


టి జి ఫేం సిరీస్

(నిర్దిష్ట వర్గాలకు ఆర్థిక అవగాహన సందేశాలు)



# వ్యవసాయదారులకు ఆర్థిక అక్షరాస్యత

ఆర్థిక సంఘటితము మరియు వికాస విభాగము

భారతీయ రిజర్వ్ బ్యాంక్

| సందేశం 1 |
| --- |
| కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం (కె సి సి) – ముఖ్యంగా పంట రుణం కొరకు, కొంత భాగం వినియోగం కొరకు |

| సందేశం 2 |
| --- |
| పంట రుణాలు సకాలానికి తిరిగి చెల్లిస్తే, అనేక లాభాలు పొందవచ్చు |

| సందేశం 3 |
| --- |
| కష్టంలో, వచ్చినధరకు పంటను అమ్మకండి – వేర్ హౌస్ (గిడ్డంగి) రశీదులపై ఆర్థిక సహాయంపొందండి |

| సందేశం 4 |
| --- |
| పంట బీమా – ప్రధాన్ మంత్రి ఫసల్ బీమా యోజన (PMFBY) |

| సందేశం 5 |
| --- |
| ప్రకృతి  విపత్తులవల్ల పంట నష్టమయితే, నిరాశ పడవద్దు. జరిగిన నష్టం, మీబ్యాంకుకు తెలిపి సహాయం కోరండి |



కిసాన్ క్రెడిట్ కార్డ్
(కె సి సి) పథకం – ముఖ్యంగా
పంట రుణం కొరకు,
కొంత భాగం వినియోగం కొరకు

కష్టంలో, వచ్చినధరకు పంటను
అమ్మకండి – పంట తరువాత,
వేర్ హౌస్ రిసీట్లపై ఆర్థిక
సహాయంపొందండి#

పంట రుణం,
సకాలానికి తిరిగి చెల్లిస్తే,
అనేక లాభాలు పొందవచ్చు*



ప్రకృతి విపత్తులవల్ల పంట
నష్టమయితే, నిరాశ పడవద్దు.
జరిగిన నష్టం, మీబ్యాంకుకు తెలిపి,
రుణ పునర్వ్యవస్థీకరణ
(restructuring) ద్వారా
సహాయం కోరండి

పంటను బీమాచేసి
రక్షణ పొందండి –
ప్రధాన్ మంత్రి ఫసల్ బీమా యోజన
ద్వారా పంటను బీమా చేయండి

* ఎప్పటికప్పుడు ప్రభుత్వం ప్రకటించిన విధంగా
\# చిన్న, మధ్య తరగతి రైతులకు మాత్రమే

## సందేశం 1: కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం – ముఖ్యంగా పంట రుణాలకొరకు, కొంత భాగం వినియోగం కొరకు

కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం, పంట పండించుటకు అవసరమైన ఖర్చులకు (సేద్యపు ఖర్చులకు), తదితర అవసరాలకు, సమయానికి తగినంత రుణం అందించుటకు ఉద్దేశింపబడినది. ఈ సంబంధమైన తదితర ఖర్చులకుకూడా, సులువుగా రుణం పొందవచ్చును.



1. సేద్యానికి అవసరమైన స్వల్పకాలిక రుణం



6. సేద్యానికి మరియు పంపు సెట్లకు, స్ప్రేయర్లు, పాడి పశువులు మొదలైన వాటిపై పెట్టుబడికి రుణం



2. కోత తరువాత అవసరాలకు






3. పంట విక్రయించుటకు రుణం




5. రైతుల కుటుంబ అవసరాలకు ఖర్చులు



4. పొలానికి కావలసిన అసెట్లు మరియు పాడి పశువులు, లోతట్టు చేపల పెంపకం మొదలైనవాటి నిర్వహణ ఖర్చులు

వివరణ: 1 నుండి 5 వరకు స్వల్పకాలిక రుణం
6, దీర్ఘకాలిక రుణం

కిసాన్ క్రెడిట్ కార్డ్‌ద్వారా లభ్యమయే స్వల్పకాలిక రుణంలో 10% కుటుంబ వినియోగ అవసరాలకు ఖర్చు చేయవచ్చు. అయితే, దీనికి మించి, ఇంటి ఖర్చులకు వినియోగించడం మంచిది కాదని సలహా.




**ఎందుకని?**

కిసాన్ క్రెడిట్ కార్డ్ ముఖ్యంగా పంట రుణాలకు ఉద్దేశించబడింది. దీనిని మీరు ఇంటి ఖర్చులకు ఉపయోగిస్తే, మీ ఆదాయం సంపాదించే శక్తి తగ్గిపోతుంది. వ్యవసాయం ద్వారా వచ్చే రాబడి, కిసాన్ క్రెడిట్ కార్డ్ రుణం చెల్లించడానికి ఉపయోగిస్తుంది. మీరు ఈ నిధులు సేద్యానికి వినియోగించకపోతే, రుణం తిరిగిచెల్లించడం మీకు సాధ్యంకాకపోవచ్చు.



## కిసాన్ క్రెడిట్ కార్డ్ (కె సి సి) విశేషతలు

1 కె సి సి రుణగ్రహీతలకు ఏ టి ఎమ్ – కమ్– డెబిట్ కార్డ్, జారీచేయబడుతుంది. దీనిద్వారా ఏ టి ఎమ్‌ల నుండి నగదు తీసుకోవచ్చును మరియు పి ఓ ఎస్ (PoS) కేంద్రాలలో సొమ్ము చెల్లించవచ్చు.

2 కె సి సి ఒక రివాల్వింగ్ ఖాతా వంటిది. ఖాతాలో నిల్వపై, పొదుపుఖాతా రేట్‌లో వడ్డీ లభిస్తుంది.

**రూ. ఒక లక్ష రుణ పరిమితివరకు, ఏవిధమైన తాకట్టు అవసరంలేదు.**

## సందేశం 2: పంట రుణాలు సకాలానికి చెల్లిస్తే, అనేక లాభాలు పొందవచ్చు

**బ్యాంకునుండి రుణం**




రూ. 3 లక్షల వరకు, స్వల్పకాలిక రుణాలపై 4% వడ్డీరేట్ (భారత ప్రభుత్వంచే ఎప్పటికప్పుడు ప్రకటించబడిన వడ్డీ సహాయక పథకాలు)*

**నమోదుకాని సంస్థలు / అప్పులవాళ్ళు**



అధిక వడ్డీ రేటు. తాకట్టు అవసరంకావచ్చు, లేకపోవచ్చు

**రుణం మరియు వడ్డీ, సకాలంలో చెల్లిస్తే కలిగే లాభాలు**



→ క్రెడిట్ స్కోర్ మెరుగవుతుంది
→ మళ్ళీసారి అధిక రుణం దొరుకుతుంది
→ తక్కువ వడ్డీ ఖర్చు

* 4% వడ్డీ రేటుకు అరత పొందాలంటే, బ్యాంకు నిర్ణయించిన తేదీకి, రుణం తిరిగి చెల్లించవలసి ఉంటుంది, ఎట్టి పరిస్థితిలోను ఒక సంవత్సరానికి మించరాదు.

## సందేశం 3: కష్టంలో, వచ్చిన ధరకు పంట అమ్మకండి
## వేర్ హౌస్ రశీదులపై ఆర్థిక సహాయం పొందండి

మంచి దిగుబడి ఒక్కటే చాలదు. మీరు దానిని మంచి ధరకు అమ్మాలి.



తక్కువ ధరలకు అమ్మవద్దు

### గిడ్డంగులు వినియోగించుకోండి



మీకు మంచి ధర రాకపోతే, మీ ఉత్పత్తులను గిడ్డంగిలో నిల్వచేసి, రశీదు పొందండి.న ఈ రశీదులపై, మీ తక్షణ నగదు అవసరాలకు బ్యాంకు రుణం జారీచేస్తుంది. కె సి సి ఉన్న చిన్న వ్యవసాయదారులకు, వడ్డీపై ఆర్థిక సహాయం లభిస్తుంది. ఈ సౌకర్యం, పంట దిగుబడి తరువాత ఆరు నెలలవరకు, 7% వడ్డీకి వేర్

# వేర్‌హౌస్ డెవెలప్‌మెంట్ అండ్ రెగ్యులేటరీ అథారిటీ (WDRA), గుర్తింపు పొందిన వేర్‌హౌసులు.

* భారత ప్రభుత్వం తాజాగా ప్రకటించిన, ఆర్థిక సహాయ పథకం ప్రకారం.

## సందేశం 4: పంట బీమా – ప్రధాన్ మంత్రి ఫసల్ బీమా యోజన (PMFBY)

### సమగ్ర బీమా

పంట నష్టానికి, PMFBY, సమగ్ర రక్షణ కల్పిస్తుంది. తద్వారా వ్యవసాయదారుల రాబడిని నిలకడచేసి, నూతన విధానాలు పాటించేలా ప్రోత్సహిస్తుంది.

### తక్కువ ప్రీమియమ్ రేట్

PMFBY చాలా తక్కువ ప్రీమియమ్‌కు లభిస్తుంది. బీమాచేసిన మొత్తం లో, రబీ పంటకు గరిష్ఠంగా, 1.5% ఆహార పంటలు, కాయధాన్యాలు, నూనె గింజలకు 2% తోటలు, వాణిజ్య పంటలకు 5%. పంట అన్ని దశలలో (ప్రత్యేక సందర్భాలలో, దిగుబడి తరువాత కలిగే నష్టభయాలతో సహా) ఈ బీమా లభిస్తుంది.

### ప్రీమియమ్‌లో లోటు

ప్రీమియం, వ్యవసాయదారులు చెల్లించవలసిన బీమా చార్జీల రేటుకూ మధ్య లోటును, కేంద్ర /రాష్ట్ర ప్రభుత్వాలు సమంగా భరిస్తాయి.



### ప్రకృతి విపత్తులవల్ల కలిగిన నష్టానికి బీమా

(I) అగ్నిప్రమాదాలు, పిడుగుపాట్లు (II) గాలివానలు, వడగళ్ళు, తుఫానులు, పెనుగాలులు, సుడిగాలులు (III) వరద, ముంపు, కొండ చరియలు కూలుట (IV) అనావృష్టి, కరువు (V) చీడలు /వ్యాధులు వంటి ప్రకృతి విపత్తుల కారణంగా కలిగిన పంట నష్టాలకు, మరియు స్థానిక దుర్ఘటనల కారణంగా (ఉదా: వడగళ్ళు, కొండచరియలు కూలుట, ముంపు) పంటకోతల తరువాత కలిగిన నష్టాలకు, విధ్వంసాలకు, ఈ పథకం ద్వారా రక్షణ లభిస్తుంది

### 3 స్థాయిలలో నష్టపరిహారం

స్థానికమైన నష్ట భయాల అంచనా ఆధారంగా – 70%, 80% , 90% వరకు, అన్ని పంటలకు నష్టపరిహారం లభిస్తుంది.

### వ్యవసాయ రుణం తీసుకున్నవారికి తప్పనిసరి

ప్రకటించిన పంటలకు, పంట రుణం/ కిసాన్ క్రెడిట్ కార్డ్ తీసుకొన్నవారికి ఈ పథకం తప్పనిసరి. అయితే, రుణంతీసుకోని ఇతర వ్యవసాయదారులు, ఇష్టమయితే, ఈ పథకంలో చేరవచ్చు.



### ఇండెమ్నిటీ చట్టబద్ధ బాధ్యత నుండి, ఆర్థిక నష్టం లేక భారమునుండి రక్షణ

**సందేశం 5: ప్రకృతి విపత్తులవల్ల పంట నష్టమయితే, నిరాశ పడవద్దు. జరిగిన నష్టం, మీబ్యాంకుకు తెలిపి సహాయం కోరండి**




మీ ప్రాంతం, ప్రకృతి విపత్తులకు (ఉదా: తుఫాను, కరువు, భూకంపము, అగ్నిప్రమాదము, వరదలు, సునామీ, వడగళ్ళవాన, కొండచరియలు విరుగుట, హిమపాతం, కుండపోత వాన, చీడలు, చలిగాడ్పు, మంచు) లోనయినదని ప్రకటిస్తే, మీ పంట నష్టం 33% మించితే, రుణం తిరిగిచెల్లించే స్తోమత తగ్గిపోతుందిగనుక, ఈ విషయమై మీ బ్యాంకును తప్పనిసరిగా, సంప్రదించండి.

## బ్యాంకు మీకు ఏవిధంగా సహాయపడుతుంది?

**స్వల్పకాలిక రుణాలు (పంట రుణాలు)**

నష్టం 33% - 50% మధ్య ఉన్నట్లయితే –తిరిగి చెల్లింపుకు గరిష్ఠ కాలపరిమితి రెండు సంవత్సరాలు (ఒక సంవత్సరం విరామంతో (moratorium) కలిపి). పంట నష్టం 50% మించినట్లయితే, తిరిగి చెల్లింపు కాలపరిమితి 5 సం. వరకు పెంచవచ్చు (ఒక సంవత్సరం విరామంతో కలిపి),




స్వల్పకాలిక రుణంపై మీ అసలు, వడ్డీ, నియమితకాల రుణంగా (Term Loan) మార్చుకోండి.

రుణం కాలపరిమితి సవరించిన అన్ని సందర్భాలలోనూ ఒక సంవత్సరం విరామం ఇవ్వబడుతుంది. ఇటువంటి రుణాలకు, బ్యాంకుల అదనపు సెక్యూరిటీ కోరవు.

**వ్యవసాయ రుణాలు** – దీర్ఘకాలిక (పెట్టుబడి) రుణాలు: ప్రస్తుత టర్మ్ లోన్ వాయిదాలు, జరిగిన నష్టం, తిరిగిచెల్లించే స్తోమతనుబట్టి, సవరిస్తారు.

**ప్రకృతి విపత్తుల కారణంగా మీ పంట నష్టమయితే, బ్యాంకును సంప్రదించుట, మీ బాధ్యత**

## వ్యాపార వ్యవస్థాపకులకు ఆర్థిక అక్షరాస్యత

**భారతీయ రిజర్వ్ బ్యాంక్**

**నిర్దిష్ట వర్గాలకు ఆర్థిక అక్షరాస్యత పాఠ్యాంశాలు**

మీడియం-టర్మ్ పాత్ ఆన్ ఫైనాన్షియల్ లిటరసీపై ఏర్పాటు చేసిన కమిటీ (అధ్యక్షులు శ్రీ దీపక్ మొహంతి, ఎక్జిక్యూటివ్ డైరెక్టర్, భారతీయ రిజర్వ్ బ్యాంక్), విభిన్న వర్గాలవారి అవసరాలు వేరుగా ఉంటాయిగనుక, అందరికీ ఒకే పాఠ్యాంశాలు సరిపోవని, అందువల్ల విషయాన్ని వారివారి అవసరాలకు అనుగుణంగా రూపొందించాలని సిఫారసు చేసింది.

ఆర్థిక సంఘటితము మరియు వికాస విభాగం, భారతీయ రిజర్వ్ బ్యాంక్, ఐదు నిర్దిష్ట వర్గాలకొరకు - వ్యవసాయదారులు, చిన్న వ్యాపారవేత్తలు, పాఠశాల విద్యార్థులు, స్వయం సహాయక సంఘాలు (SHGs), మరియు వయోవృద్ధుల కొరకు విభిన్న పాఠ్యాంశాలను రూపొందించినది. ఈ పుస్తకం వాటిలో ఒకటి.

### పూచీ నిరాకరణ (Disclaimer)

ఈ పుస్తకంలో విషయాలు ఆర్థిక అక్షరాస్యత పొందుటకు, బోధించుటకు ఉద్దేశించబడ్డాయి. ఏ ప్రత్యేకమైన ఆర్థిక ఉత్పత్తులు / సేవలగురించి పాఠకుల నిర్ణయాలను ప్రభావితం చేయడం దీని ఉద్దేశం కాదు.

### కాపీ రైట్ (Copyright)

మొదటి ముద్రణ -- ఏప్రిల్ 2018

మూలం తెలుపుతూ, ప్రతికృతి చేయుట అనుమతించబడినది.

### రచన మరియు ప్రచురణ (Written and Published by)

ఆర్థిక సంఘటితము మరియు వికాస విభాగము

భారతీయ రిజర్వ్ బ్యాంక్

10 వ అంతస్తు, కేంద్రీయ కార్యాలయ భవనము

షహీద్ భగత్ సింగ్ మార్గ్, ఫోర్ట్

ముంబై

### కృతజ్ఞతలు (Acknowledgements)

రూపకల్పన: కౌశిక్ రామచంద్రన్

ఆర్థిక సంఘటితము మరియు వికాస విభాగము

**భారతీయ రిజర్వ్ బ్యాంక్**

10 వ అంతస్తు, కేంద్రీయ కార్యాలయ భవనము
ముంబై 400001, ఇండియా